మార్చి 22, ఉగాది

మార్చి 2023

# గురువాణి

శ్రీవిద్యా జ్ఞాన పీఠం ఆధ్యాత్మిక మాస పత్రిక

మనోధైర్యానికి అద్భుతమంత్రం
**నివారణోపాయము**

బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయం
**శ్రీవిద్యా మందిరాలు**



## శ్రీ విద్యా జ్ఞానపీఠము

జగన్మాత శ్రీ రాజరాజేశ్వరి దయతో, కాంచీపురమునందు శ్రీ విద్యా జ్ఞానపీఠము స్థాపించుటకు నిర్ణయం జరిగి, ఏర్పాట్లు జరుగుతున్నాయి.



# శ్రీరాజరాజేశ్వరీ మంత్రమాతృకాస్తవః

కల్యాణాయుతపూర్ణచంద్రవదనాం ప్రాణేశ్వరానందినీం
పూర్ణాం పూర్ణతరాం పరేశమహిషీం పూర్ణామృతాస్వాదినీం .
సంపూర్ణాం పరమోత్తమామృతకలాం విద్యావతీం భారతీం
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీం

ఏకారాదిసమస్తవర్ణవివిధాకారైకచిద్రూపిణీం
చైతన్యాత్మకచక్రరాజనిలయాం చంద్రాంతసంచారిణీం .
భావాభావవిభావినీం భవపరాం సద్భక్తిచింతామణిం
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీం

ఈహాధిక్పరయోగివృందవిదితాం స్వానందభూతాం పరాం
(ఈశాధీశ్వరయోగి)
పశ్యంతీం తనుమధ్యమాం విలసినీం శ్రీవైఖరీరూపిణీం .
ఆత్మానాత్మవిచారిణీం వివరగాం విద్యాం త్రిబీజాత్మికాం
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీం

లక్ష్యాలక్ష్యనిరీక్షణాం నిరూపమాం రుద్రాక్షమాలాధరాం
త్ర్యక్షార్ధాకృతిదక్షవంశకలికాం దీర్ఘాక్షిదీర్ఘస్వరాం .
భద్రాం భద్రవరప్రదాం భగవతీం భద్రేశ్వరీం ముద్రిణీం
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీం .. 4..

హ్రీంబీజాగతనాదబిందుభరితామోంకారనాదాత్మికాం
బ్రహ్మానందఘనోదరీం గుణవతీం జ్ఞానేశ్వరీం జ్ఞానదాం .
జ్ఞానేచ్ఛాకృతినీం మహీం గతవతీం గంధర్వసంసేవితాం
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీం .. 5..

హర్షోన్మత్తసువర్ణపాత్రభరితాం పీనోన్నతాఘూర్ణితాం
హుంకారప్రియశబ్దజాలనిరతాం సారస్వతోల్లాసినీం .
సారాసారవిచారచారుచతురాం వర్ణాశ్రమాకారిణీం
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీం .. 6..

సర్వేశాంగవిహారిణీం సకరుణాం సన్నాదినీం నాదినీం
సంయోగప్రియరూపిణీం ప్రియవతీం ప్రీతాం ప్రతాపోన్నతాం .
సర్వాంతర్గతిశాలినీం శివతనూసందీపినీం దీపినీం
(సర్వాంతరగత)
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీం .. 7..

కర్మాకర్మవివర్జితాం కులవతీం కర్మప్రదాం కౌలినీం
కారుణ్యాంబుధిసర్వకామనిరతాం సింధుప్రియోల్లాసినీం .
పంచబ్రహ్మసనాతనాసనగతాం గేయాం సుయోగాన్వితాం
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీం .. 8..

హస్త్యుత్కుంభనిభస్తనద్వితయతః పీనోన్నతాదానతాం
హారాద్యాభరణాం సురేంద్రవినుతాం శృంగారపీఠాలయాం .
యోన్యాకారకయోనిముద్రితకరాం నిత్యాం నవార్ణాత్మికాం
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీం .. 9..

లక్ష్మీలక్షణపూర్ణభక్తవరదాం లీలావినోదస్థితాం
లాక్షారంచితపాదపద్మయుగలాం బ్రహ్మేంద్రసంసేవితాం .
(రంజిత)
లోకాలోకితలోకకామజననీం లోకాశ్రయాంకస్థితాం
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీం .. 10..

హ్రీంకారాశ్రితశంకరప్రియతనుం శ్రీయోగపీఠేశ్వరీం
మాంగల్యాయుతపంకజాభనయనాం మాంగల్యసిద్ధిప్రదాం .
తారుణ్యేన విశేషితాంగసుమహాలావణ్యసంశోభితాం

# గురువాణి
విషయ సూచిక

**గురువాణి ఆధ్యాత్మిక మాస పత్రిక**
సంపుటి -1 సంచిక - 7, మార్చి 2023

**గురువాణి** డిజిటల్ తెలుగు మాస పత్రిక, శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్ వారిచే ముద్రించబడినది.

గురువాణి సమాచార పత్రిక ను అందరికీ షేర్ చేయడం, యూ ట్యూబ్ ఛానల్ మరియు ఫేస్ బుక్ పేజి లలో చేరడం ద్వారా పీఠం యొక్క కార్యక్రమాలలో మీరు భాగస్వాములు కావచ్చును.

Subscribe Newsletter | Follow on Facebook | Subscribe YouTube

©Srividya Learning Centre

**శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్**
(సౌందర్య లహరి యొక్క ఒక విభాగము)

#69, 6th Cross Street, Girinagar Phase I,
Bengaluru, K A 560085, India.

srimeru999@gmail.com

+91 8088256632

www.srimeru.org

**ఈ సంచికలో** — **పేజీ**

**కవర్ పేజీ చిత్రము**
శ్రీ గురు కరుణామయ

**ధ్యానం**
శ్రీరాజరాజేశ్వరీ మంత్రమాతృకాస్తవః 02

**గురువాణి**
నిత్య పూజలో ధూపానికి గల అంతరార్థం ఏమిటి? 04

**శ్రీ విద్యా జ్ఞాన పీఠము** 06

**ఉగాది విశిష్టత** 12

**శ్రీవిద్యా సాధన**
వర్ణమాతృకా న్యాసం 15

**శ్రీవిద్యా మందిరాలు**
బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయం 24

**నివారణోపాయములు** 27

**రాబోయే కార్యక్రమాలు** 29

**సాధకుల అనుభవాలు** 30

**ప్రశ్నలు - సమాధానములు** 32



# గురువాణి

గురూజీ సందేశము

# నిత్య పూజలో ధూపానికి గల అంతరార్థం ఏమిటి?

**శ్రీ గురు కరుణామయ** (గురూజీ ప్రవచనాల నుండి)

మనలో చాలామంది, స్తోత్రాలు మంత్రాలు చదువుతూ, పూజలు చేస్తూ ఉంటాం. సాధారణంగా, కొంత ఫలితాన్ని ఆశించి ఈ పూజలు చేస్తూ ఉంటాం. కోరికలతో పూజ చేస్తాము తప్పితే, "మనలో మార్పు వచ్చిందా?" అని గమనించుకోవడం లేదు. దానికి ముఖ్య కారణం ఏమిటి అంటే, మనము పూజలో ఉపయోగించే వస్తువులన్నీ కూడా, బయట ఉన్న భగవంతుణ్ణి తృప్తి చెందించడం కోసం మనము వాడే పరికరం కిందే చూస్తున్నాము. అది ధూపం కావచ్చు, దీపం కావచ్చు, ఒక కొబ్బరికాయ కావచ్చు, నైవేద్యం కావచ్చు. ఏదైనా సరే, మన దృష్టి అమ్మవారి మీద కాకుండా, మన సమస్యల మీద ఉంటుంది. మంత్రం మీద మాత్రం అప్పుడప్పుడు ఉంటుంది, ఒక్కొక్కసారి అది కూడా ఉండదు. అలా కాకుండా, మన పూజలు మనకు ఫలించాలి అంటే, మన బుద్ధిని సమస్య నుండి పక్కకి పెట్టాలి.

మనము వాడేటటువంటి ఉపాధులు - ధూప దీప నైవేద్యాలు - ఇవన్నీ మనలో మార్పు తేవడానికి మనకు గుర్తు చేసే పరికరాలుగా మాత్రమే ఉండాలి. ఒక్కొక్క ఉపాధి వెనుక ఒక్కొక్క నిర్దిష్టమైన తత్త్వం ఉంటుంది. ఆ తత్వాన్ని అర్థం చేసుకుంటూ, మనకు మనము మననం చేసుకుంటూ నేర్చుకునేటటువంటి ఒక జ్ఞాన యజ్ఞమే ఈ ఉపచారము. అంతే కానీ, "ఓ నాలుగు అగర్ బత్తులు పట్టుకుని గిరగిరా తిప్పేసి, ఓ గంట గణగణా వాయించేస్తే అమ్మవారు తృప్తి చెంది, మనలో ఎన్ని లోపాలు ఉన్నాసరే, మనకు పుష్కలంగా డబ్బు ఇచ్చేస్తుంది" అనుకుంటే, అది సరి కాదు.

ఉపచారములలో ధూపం వెలిగించినప్పుడు, మనలోని కోపం తగ్గాలి. ప్రతిరోజూ మనం పూజలో ధూపం వెలిగిస్తూ ఉంటే, కొంత సమయం తరువాతైనా,మన కోపం తగ్గుముఖం పట్టాలి. మనలో కోపం తగ్గిందా, లేదా మనకు ఎలా తెలుస్తుంది?

ప్రతి ఒక్కరూ, వాళ్లలో ఉన్నటువంటి లోపాలన్నీ ఒక పుస్తకంలో వ్రాసుకోవాలి. "మనలో కోపం ఏ స్థాయి లో ఉన్నది?" అనేది పరిశీలించుకోవడానికి 1 నుండి 7 వరకు స్థాయిలు వేసుకోవాలి. అసూయ, ఈర్ష, ద్వేషము, న్యూనతా భావం, ఇలాంటి లోపాలన్నీ వ్రాసుకుని, ఒక స్కేల్ ప్రకారం, స్థాయిలు ఇచ్చుకోవాలి. ప్రతి రోజూ ఆ వివరాలను పరిశీలించుకుంటూ, విశ్లేషణ చేసుకుంటూ ఉండాలి. ప్రతి రోజూ వీలు కాకపోతే, మూడు రోజులకు ఒకసారి లేదా వారానికి ఒకసారి పరిశీలించుకుంటూ ఉండాలి.

## గురూజీ సందేశము

మనలోని ఈ లోపాలని గుర్తు చేసేదే ఈ అగరువత్తి. అగరువత్తులు నలుపు, ఎరుపు, ఆకుపచ్చ,,.ఇలా వేరు వేరు రంగులలో ఉంటాయి. తెలుపు కాకుండా ఏది ఉన్నాకూడా అది మలినమే కదా! స్వచ్ఛత కాదు. అంటే, మనలో ఉన్నటువంటి, స్వచ్ఛమైన అంతఃకరణాన్ని మరుగు పరిచే దుర్గుణాలే ఈ అగరువత్తులకు ఉన్న రంగులు. అందువల్ల, అగరువత్తి వెలిగించే ముందు, దానివైపు చూస్తూ, "అమ్మా! నాలో ఉన్నటువంటి ఈ దుర్గుణాలను, ఈ జ్ఞానాగ్నిలో దహింప చేయి తల్లీ!" అని అనుకుంటూ, అగరువత్తిని వెలిగించాలి. ఇక్కడ జ్ఞానాగ్ని అంటే, మన ఎదురుగా ఉన్నది దీపమే. కానీ, ఆ దీపంలో ఉన్న వెలుగు "అమ్మయే సర్వస్వము" అనే భావాన్ని ద్విగుణీకృతం చేసి, మనలను కప్పివేసిన మాయను భస్మం చేస్తుంది.

కొంతమంది అగరువత్తి వెలిగించి, వెలుగుతూ ఉండగానే,స్వామికి చూపిస్తూ ఉంటారు. అలా చేయకూడదు. అగరువత్తి భస్మమైనప్పుడు, స్వచ్ఛమైనటువంటి విభూతి పడుతుంది. ఆ విభూతి నుండి సుగంధం వస్తుంది. "నాలోని దుర్గుణాలు సమూలంగా భస్మం అయినప్పుడు, మన జీవితం నుండి వచ్చేటటువంటి సుగంధము, అంటే, స్వచ్ఛమైనటువంటి అంతఃకరణ అమ్మకు అర్పిస్తున్నాను." అని బావించ వలెను.

ఈ భావంతో చేయకుండా, "రెండు అగరువత్తిలు వెలిగించాలా? ఒక అగరువత్తి వెలిగించాలా? పండగలైతే, ఖరీదైన అగరువత్తిలు వెలిగించుకుందాం! రోజూ అయితే, ఏదో తక్కువ ఖరీదు గల అగరువత్తులు వెలిగించుకుందాం!" ఇలాంటి ఆలోచనల్లో ఉండిపోతున్నాము. ఎప్పుడైతే మన భావన పైన చెప్పిన విధంగా స్వాత్మార్పణ గా మారుతుందో, అప్పుడు అగరువత్తి తిప్పనక్కర లేదు. "ధూపం ఆఘ్రాపయామి" అని చాలా స్పష్టంగా చెప్తారు పూజలో. అంటే ఆ పొగ అలా అమ్మవారివైపు వెళ్తూవుంటే, "కొంచెం ఆస్వాదించమ్మా! ఆఘ్రాణించు!" అని అనుకోవాలి. అంతే కానీ, అగరువత్తిని గిరగిరా తిప్పేస్తూ ఉంటే, అమ్మవారు ఆఘ్రాణించడం కష్టం కదా? ఆవిడని ఇబ్బంది పెట్టవచ్చా?

ధూపం చూపించేటప్పుడు గంట కూడా మ్రోగిస్తాము. మనలో ఇంకేదైనా చెడు ఆలోచన వచ్చినా, దాన్ని పోగొట్టడం కోసం, గంటని మ్రోగిస్తాము. అది కూడా "గణ గణ గణ" అని వేగంగా మ్రోగిస్తే ఉపయోగం లేదు. దేవాలయాలలో నైవేద్య గంటల లాగా, మెల్లిగా లయబద్ధంగా గంట వాయిస్తూ, అగరువత్తి చూపించి, పైన చెప్పిన భావాన్ని మనసులో ఊహించుకోవాలి. అగరువత్తి పెద్దదే అవ్వాల్సిన అవసరం లేదు. ధూపం చూపించడం ముఖ్యం, భావన ముఖ్యం. ఆ భావన లేనప్పుడు, ఎన్ని కట్టలు అగరువత్తిలు వెలిగించినా కింద రాలేది భస్మమే, లోపల జరిగేది ఏమీ లేదు. అందువల్ల, ప్రతి ఒక్కరూ, ఈ భావనా పరంగా, ఉపచారాలు చేస్తే, అద్భుతమైన ఫలితాలు పొందవచ్చును.



జగన్మాత శ్రీ రాజరాజేశ్వరి దయతో, కాంచీపురమునందు శ్రీ విద్యా జ్ఞానపీఠము స్థాపించుటకు నిర్ణయం జరిగి, ఏర్పాట్లు జరుగుతున్నాయి

# శ్రీ విద్యా జ్ఞానపీఠము

# గురువాణి

## శ్రీవిద్యా జ్ఞాన పీఠం







### శ్రీ మాత్రే నమః

కాంచీపురం అనేక దేవాలయాలు మరియు గొప్ప ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రసిద్ది చెందింది, ఇది కాంచీపురానికి "నగరేషు కంచి"గా ప్రత్యేకమైన ఆధ్యాత్మిక హోదాను తెచ్చిపెట్టింది. ఇది మోక్షపురి అని కూడా ప్రశంసించబడింది మరియు ఈ నగరాన్ని అనుకోకుండా సందర్శించడం కూడా ఆత్మకు విముక్తిని అందిస్తుంది.  నాలుగు సంవత్సరాల సుదీర్ఘ శోధన తర్వాత, కామాక్షి అమ్మవారి దైవిక జోక్యంతో శ్రీవిద్యా జ్ఞాన పీఠం తన శాశ్వత నివాసాన్ని పొందుతూంది.

గత 5 సంవత్సరాలుగా, మన గురూజీ, శ్రీ గురు కరుణామయగారు, 13,000 మందికి పైగా శిష్యులకు శ్రీవిద్యా ఉపాసన / దీక్షను బోధించారు. మా ఊహ ఏమిటంటే, ప్రతి శిష్యుడు ₹10,000 విరాళంగా ఇచ్చినప్పుడు, పీఠం నిర్మాణానికి అవసరమైన డబ్బును మనం సులభంగా సమకూర్చుకోవచ్చుఅని. కానీ చాలా మంది శిష్యులు సంస్థతో టచ్‌లో లేరు. గురూజీ డబ్బు వసూలు చేయడానికి ఇష్టపడనప్పుటికీ, పీఠం నిర్మాణానికి డబ్బును సేకరించడానికి ఒక కార్యనిర్వహణ పద్ధతిని సృష్టించడం కంకే మాకు వేరే మార్గం లేదు.

ఈ దైవిక కార్యానికి సహకరించేందుకు అందరికీ సమాన అవకాశం ఉంటుందని దయచేసి గమనించండి. దయచేసి ఈ మొత్తం ఎంత చిన్నటద్రైనా, అది సమానంగా విలువైనదని మరియు మీరు ఇప్పటికీ గురూజీ & దోవి తల్లి యొక్క ఆశీర్వాదాలను పొందుతారని గుర్తుంచుకోండి.

గురూజీ ద్వారా జగన్మాత ఎంపిక చేసిన 9 ఎకరాల స్థలం అపారమైన ఆధ్యాత్మిక శక్తితో కూడిన ప్రదేశం. మరియు శ్రీవిద్యా ఉపాసన చేసే వారికి, ఆచరించే వారికి ఖచ్చితంగా పరివర్తన అనుభూతిని అందిస్తుంది.

### నిర్ణయించబడిన స్థలం విశేషాలు

• ప్రసిద్ధ కామాక్షి అమ్మ దేవాలయం నుండి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

• వరదరాజ పెరుమాళ్ ఆలయం నుండి సుమారు 1 కి.మీదూరంలో ఉంది

• శ్రీ చంద్రశేఖర సరస్వతీ మహాస్వామివారు ఒకటిన్నర సంవత్సరం తపస్సు చేసిన ప్రదేశం నుండి సుమారు 500 మీటర్ల దూరంలో ఉంది

• ఈ స్థలానికి ఈశాన్యంలో ఒక శివాలయం మరియు వాయువ్యంలో మరొక శివాలయం ముందే నిర్మించబడి, స్థలానికి దైవిక రక్షణగా ఉన్నాయి.

• ఈ స్థలం ప్రతిపాదిత అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 25 కి.మీ మరియు చెన్నై నుండి 80 కి.మీ దూరం లో ఉంది.







## పీఠంలో ఉండబోయే విశేషాలు

- శ్రీవిద్యా జ్ఞాన పీఠంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి.

- ఈ పీఠం లో 500 మంది ఉపాసకులు కూర్చొనగలిగే ఒక పెద్ద హాలులో నల్ల రాతిలో 9 అడుగుల ఎత్తైన అమ్మవారి విగ్రహం, ఇరువైపులా వారాహి మరియు రాజశ్యామల అమ్మవార్ల విగ్రహాలు ఉంటాయి.

- వాయవ్య దిశలో వివిధ ప్రాంతాల నుండి 100 వరకు దేశీ ఆవులను ఉంచడానికి గోశాల ఉంటుంది.

- ఈశాన్య దిశలో పుష్కరిణి దాని చుట్టూ సాధన కోసం తపోవనం (ధ్యానానికి సదుపాయం) ఉంటుంది.

- ఔషధవనం(మూలికా వృక్షముల తోట), నక్షత్ర వనం మరియు కదంబ వనం (పూల తోట) ఉంటాయి.

- ఆగమ శాస్త్రంలో పేర్కొన్న సాంప్రదాయ వాస్తు ప్రకారం యాగ శాల ఉంటుంది.

- అన్నప్రసాదం (వంటగది & భోజనశాల) ఉంటుంది.

- పీఠాన్ని సందర్శించే లేదా బస చేసే వారికోసం కుటీరాలు (స్వతంత్ర కాటేజీలు - 575 చ.అ.) నివాస గృహాలు (స్టూడియో అపార్ట్మెంట్ - 350 చ.అ) వసతి గృహాలు (డార్మిటరీ).

## ఈపీఠం కొరకు మీరు మద్దతు అందించడానికి మార్గాలు:

సాధకులు శ్రీవిద్యా జ్ఞాన పీఠం యొక్క మిషన్‌కు అనేక విధాలుగా సహకరించవచ్చును .

మన ప్రియతమ గురూజీ శ్రీ గురు కరుణామయ వారు దయతో ఈ పీఠం కోసం విరాళం ఇచ్చేవారు ఈ కింది ప్రయోజనాలను పొందేలా ఒక ప్రతిపాదనను ముందుకు తెచ్చారు:

- **విరాళం మొత్తం: ₹ 36,00,000**
ప్రయోజనాలు: ప్రాథమిక సబ్ స్క్రైబర్ మరియు వారి కుటుంబం 575 చ.అడుగుల విస్తీర్ణం లో ఒక ఇండిపెండెంట్ కాటేజ్‌లో జీవితకాలం బస.

- **విరాళం మొత్తం: ₹ 18,00,000**
ప్రయోజనాలు: ప్రాథమిక సబ్ స్క్రైబర్ మరియు వారి కుటుంబం 350 చ.అడుగుల విస్తీర్ణం లో ఒక ఇండిపెండెంట్ కాటేజ్‌లో జీవితకాలం బస.

    

• ఒక స్వతంత స్టూడియో అపార్ట్మెంట్లో 350 చ.అడుగులు [ప్రాథమిక సబ్ స్క్రైబర్ మరియు వారి కుటుంబం యొక్క జీవితకాల బస.

• **విరాళం మొత్తం: ₹ 3,00,000**
ప్రయోజనాలు: [ప్రాథమిక సబ్ స్క్రైబర్ మరియు వారి కుటుంబం కుటీరంలోని 575 చ.అడుగుల, గ్రౌండ్ ఫ్లోర్ లేదా ఇండిపెండెంట్ కాటేజ్‌లోని 1వ అంతస్తులో 15 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఒక నెల బస లేదా మొత్తం 4 వారాల బస.

• **విరాళం మొత్తం: ₹ 150,000**
ప్రయోజనాలు: [ప్రాథమిక సబ్స్ స్క్రైబర్ మరియు వారి కుటుంబం ఇండిపెండెంట్, స్టూడియో అపార్ట్‌మెంట్‌లో 350 చదరపు అడుగుల విస్తీర్ణంలో 15 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఒక నెల బస లేదా మొత్తం 4 వారాల బస.

• **విరాళం మొత్తం: ₹ 50,000**
ప్రయోజనాలు: డార్మిటరీలో (భాగస్వామ్య వసతి) 15 సంవత్సరాలు ప్రతి సంవత్సరం ఒక నెల బస.

• వ్యక్తిగత అభ్యర్థన ఆధారంగా మాత్రమే, ₹ 72,00,000 విరాళం ఇచ్చినవారికి మేము 1150 చదరపు అడుగుల కుటీరంలో ప్రాథమిక చందాదారు మరియు వారి కుటుంబం జీవితకాలం నివసించడానికి ప్రత్యేక 6+1 కుటీరంను కూడా నిర్మిస్తాము.

వసతి గురించి ఏదైనా స్పష్టీకరణకు సంబంధించి, దయచేసి విశ్వేశ్వర్ నిట్టలగారిని వాట్సాప్ ద్వారా
+91 98487 21281 లేదా SVLC ఆఫీస్ వారిని వాట్సాప్ ద్వారా +91 8088256632లో సంప్రదించండి.

**ప్రధాన చెల్లింపు పద్దతి:**

భారతీయ రూపాయలలో దిగువ ఇచ్చిన యాక్సిస్ బ్యాంక్ ఖాతాకు డైరెక్ట్ క్రెడిట్ చేయవచ్చును.

**మీరు విరాళములు ఇచ్చేటప్పుడు ముఖ్యమైన గమనిక**

మీరు పంపిన విరాళముల వివరాలను 8088256632 క తప్పనిసరిగా షేర్ చేయాలి: మీ పూర్తి పేరు, ఇమెయిల్, ఫోన్ నంబర్, చిరునామా, PAN కార్డ్ (కార్డ్ అందుబాటులో లేనట్లయితే చిరునామా), చెల్లింపు తేదీ, చెల్లింపు వివరాలు మరియు దేని నిమిత్తం విరాళం పంపుతున్నారో ఆ వివరం, ప్రయోజనం/ప్యాకేజీ.

# గురువాణి

శ్రీవిద్యా జ్ఞాన పీఠం







## సాధారణ ప్రశ్నలకు సమాధానాలు

ప్ర: మొత్తం డబ్బు వెంటనే అందుబాటులో లేకుంటే వాయిదాల పద్ధతిలో విరాళం ఇవ్వవచ్చా?
జ: అవును, మేము 3 వాయిదాలలో చెల్లింపును అనుమతించగలము. అయితే, మొదటి వాయిదా తరువాతి 2 వాయిదాలను తదుపరి 2 నెలల్లోపు చెల్లించాలి మరియు చివరి వాయిదా కోసం అదనంగా 6 నెలలు కోరవచ్చు.

ప్ర: మేము ఇంత మొత్తం చెల్లించలేక పోయినా పీఠం వచ్చినప్పుడు అక్కడ ఉండాలనుకుంటే ఎలా?
జ: మా పీఠంలో భక్తుల కోసం ఖాళీగా ఉన్న కాటేజీలు/స్టూడియో అపార్ట్‌మెంట్లలో ఉండవచ్చును. బోర్డు నిర్ణయించిన విధంగా భక్తులు బస చేయడానికి ఒక రాత్రికి నామమాత్రపు మొత్తాన్నిచెల్లించవచ్చు.

ప్ర; మేము నగదు విరాళాలు ఇవ్వవచ్చా?
జ: నగదు విరాళాలకు సంబంధించిన సందేహాల కోసం, దయచేసి శ్రీ విశ్వేశ్వర్ నిట్టల గారిని వాట్సాప్‌లో
+91 98487 21281లో సంప్రదించండి.

ప్ర: ఇచ్చిన ప్యాకేజీల ప్రకారం విరాళాలు ఇవ్వలేకపోతే చిన్నపాటి విరాళాలు ఇవ్వవచ్చా?
తీ: ఇవ్వవచ్చును. మీరు ఇచ్చే విరాళం, ఎంత చిన్నదైనా దైవకార్యానికి వినియోగించబడుదున్నది కనుక మిగిలిన విరాళాలతో సమానమైన విలువ కలిగినది. గురూజీ అటువంటి దాతలకు కొంత ప్రయోజనం చేకూరేలా తప్పనిసరిగా ప్రయత్నిస్తారు.

ప్ర: విరాళాన్ని పూర్తి చేసిన తర్వాత పీఠానికి ఏ వివరాలు పంపాలి?
జ: కింది వివరాలను తప్పనిసరిగా షేర్ చేయాలి: మీ పూర్తి పేరు, ఇ మెయిల్ I.D, ఫోన్ నంబర్, చిరునామా,
(లేదా GG కార్డ్ అందుబాటులో లేనట్లయితే చిరునామా), చెల్లింపు తేదీ, చెల్లింపు వివరాలు మరియు విరాళం యొక్క ప్రయోజనం/ప్యాకేజీ.

ప్ర: భక్తులు తమ నిర్ణీత వ్యవధికి మించి ఉండవచ్చునా?
జ: ఉండవచ్చును. ఇది జ్ఞాన పీఠము. వాణిజ్య సంస్థ కాదు. కనుక, వసతి అవకాశము మరియు గురూజీ నిర్ణయము ఆధారంగా వసతి కాలమును పొడిగించవచ్చును.

ప్ర; మనం దానం చేస్తే పీఠంలో ఉండడం తప్పనిసరి కాదా?
జ: లేదు. మీరు విరాళం ఇస్తే పీఠంలో ఉండాలనేది తప్పనిసరి కాదు. మీ వ్యక్తిగత పరిస్థితి ఆధారంగా ఉండాలా వద్దా అని మీరు నిర్ణయించుకోవచ్చు. పీఠంలో ఉండాల్సిన అవసరం లేనప్పటికీ, ఇది జ్ఞానోదయం కలిగించే అనుభూతిని కలిగిస్తుంది కాబట్టి ఇది సిఫార్సు చేయబడింది.

• శ్రీవిద్యా జ్ఞాన పీఠానికి మద్దతు ఇవ్వడం ద్వారా, మీరు మా లక్ష్యమైన శ్రీవిద్య సంప్రదాయ జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం, మరియు రాబోయే తరాలకు ఆధ్యాత్మికత , మానసిక పరివర్తనకు దారితీసే ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి నిర్మాణానికి సహకరించడం వంటి గొప్ప కార్యక్రమాలలో భాగం కావచ్చు.

• మీ సహకారం వలన అనేక శ్రీవిద్యా ఉపాసకులు పీఠం లో ఉండి అక్కడి ఆధ్యాత్మిక చైతన్యాన్ని అనుభవించే అవకాశాన్ని పొందుతారు.

• ఈ దైవిక ప్రయత్నంలో మాతో చేరండి మరియు అసంఖ్యాక ప్రజల జీవితాలను ప్రేరేపించే ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడంలో మాకు సహాయపడండి!!!









గురువాణి

పండుగల ప్రాముఖ్యత

# ఉగాది విశిష్టత



## శ్రీ గురు కరుణామయ (గురూజీ ప్రవచనాల నుండి)

సంవత్సరాది పండుగనే ఉగాది, యుగాది అని కుడా అంటారు. భగవత్ స్వరూపం “ఆది”మధ్యాంత రహితం. అంటే మొదలు లేదు, మధ్యం లేదు, అంతం లేదు. కానీ జీవులమైన మనకి “ఆది” వుంది, అంతం వుంది. ఆది ఏమిటో, అంతమేమిటో తెలియకుండా ప్రయాణిస్తున్న మనకి ఉగాది పండుగ కొత్త అవకాశం. ప్రతి సంవత్సరం ఈ ఉగాది రోజున మనం చేసినటువంటి కర్మలని బేరీజు వేసుకోవడానికి వచ్చిన అద్భుత అవకాశంకింద మనం తీసుకోవాలి. పురాణపరంగా చెప్పుకోవాలంటే బ్రహ్మగారు ఈరోజే సృష్టి చెయ్యడం ప్రారంభించారు అని చెబుతారు. అలాగే శ్రీకృష్ణుడు ఈ ఉగాది రోజుననే అవతారం చాలించాడు - అని చెబుతారు.

ఉగాది పండుగను మనం ఒక ముఖ్యమైన మైలు రాయి లాగా చూడాలి. ఇన్కమ్ టాక్స్ లో వున్నవారికి మార్చ్ 31వ తారీఖు ముఖ్యమైన మైలు రాయి. అలాగే వ్యాపారంలో ఉన్నవారికి దీపావళి ముఖ్యమైన మైలు రాయి. అదే విధంగా, మనకి జీవితం అనే వ్యాపారంలో మనం చేసేటువంటి కర్మలు ప్రతి ఏడాది ఉగాదికి ముందురోజు బేరీజు వేసుకోవాలి.

ఉగాది నాడు, ఈ సంవత్సరంలో మనం చేసినటువంటి కర్మలన్నింటినీ నెమరువేసుకోవాలి. ఇలా చేయటం చాలా మంచిది. దీనిని "ఆత్మా అవలోకనం" అని అంటారు. జీవితం అనే వ్యాపారంలో ఎప్పుడూ లాభం - అంటే శాంతి పొందాలి అనుకుంటే, ఈరోజు బ్యాలన్స్ షీట్ క్లోజ్ చెయ్యాలి. ఆ సంవత్సరంలో అంతకుముందు చేసినటువంటి కర్మలలో తప్పులు బేరీజు వేసుకోవాలి. పుట్టిన తరువాత, మన తల్లితండ్రులు కొన్ని జీవితసూత్రాలు నేర్పించారు, వాటిని అతిక్రమించి నడుచుకుంటే అది తప్పుకిందే లెక్క. తల్లి, తండ్రి, గురువు, పురాణాలు, ఉపనిషత్తులు, గ్రంధాలు – వీరందరి నుండి నేర్చుకున్న సూత్రాలను, మనం పాటించకుండా అతిక్రమించామా అని ఒకసారి చూసుకోవాలి.

"అబద్దం ఆడకూడదు", "కోపం తెచ్చుకోకూడదు", "ఎక్కువగా ప్రతిదానికి రియాక్ట్ అవకూడదు" ఇటువంటి సూత్రాలని ఎన్నిసార్లు అతిక్రమించేమో చూసుకోవాలి. వీలు చేసుకుని, ప్రతిరోజూ చేసుకోవాలి. కనీసం ఉగాదిరోజున కొత్త ప్రమాణాలు చేసుకోవాలి. డిసెంబర్ 31st అర్ధరాత్రి కొత్త సంవత్సరం అని సెలెబ్రేట్ చేసుకుంటారు కదా. అలాగే ఉగాది రోజున కుడా కొత్త సంవత్సరం సంతోషంగా ఉండుగాక అనే ఆశతో ఉండాలి.

ఉగాది రోజున ఏమి చేయాలో, పర్యావరణం కూడా మనకు నేర్పుతుంది. కొత్తచిగుళ్ళు వస్తాయి. కొత్త మామిడిచిగురు చూడగానే మనకి "జరిగిందేదో జరిగిపోయింది, ఆలస్యమైనా ఇప్పుడు చెయ్యి (better late than never), ఈ రోజునించీ కొత్త జీవితం ప్రారంభించు" అని తెలుస్తుంది. ఆ చిగురు చూడగానే లోపల నాదం వస్తుంది, ఆ నాదం వినగానే ఆహ్లాదం వస్తుంది. అమ్మ ప్రకృతిరూపంలో "కాలం మారుతోంది, జాగ్రత్తగా ఉండాలి" అని మనకి చెప్తోంది.

కొత్త చింతపండు, మామిడికాయలు వంటి వస్తువులు అన్ని సేకరించి షడ్రుచులసమ్మేళనంతో ఉగాది పచ్చడి తయారుచేస్తాం. చేదుకి వేపపువ్వు, తీపికి చెరకు, బెల్లం, పులుపుకి చింతపండు, మామిడికాయ, ఉప్పదనానికి ఉప్పు, కారానికి మిరపకాయ, అలాగే అరటిపండు వేసి కలబోసి, అమ్మవారికి నైవేద్యం పెట్టి మనం తీసుకోవాలి. జీవితం అనే ఉగాది పచ్చడిలో, షడ్రుచులు పచ్చడిలో ఉన్నట్టు, మన జీవితంలో కుడా ఒడిదుడుకులు ఉంటాయి. అది మనం అర్ధం చేసుకోవాలి. అటువంటి గొప్ప తత్త్వ చింతన ఈ ఉగాది పచ్చడి మనకి ఇస్తుంది. ఉగాది పచ్చడిని జీవితానికి ప్రతీకగా అమ్మవారు మనకిచ్చిన ప్రసాదంగా స్వీకరించాలి.

ఈ ఉగాదినాడు కొత్తబట్టలు కట్టుకుంటాం. పండగ కొత్తబట్టలతో మొదలవుతుంది, ఆ కొత్తబట్టలు ఒక ఉత్తేజం ఇస్తాయి. "ఈ రోజు నించి కొత్తగా ప్రారంభిద్దాము" అనే భావన కలగడానికి కొత్తబట్టలు తోడ్పడతాయి. అమ్మవారికి పూజ చేసి, ఉగాది పచ్చడి నివేదన చేసి స్వీకరిస్తాం. సంవత్సరమంతా అమ్మవారి కరుణతోటి మన జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలి అని అమ్మవారిని ప్రార్ధించాలి. తరువాత, “స్వస్వరూప ధ్యానం” చెయ్యాలి.

జీవుడి బుద్ధి చంచల మనస్తత్త్వం. ఈ చంచలతత్వం నుండి స్థిరత్త్వం వైపు వెళ్లడమే మనం ఉగాదినాడు చేసుకునే ప్రమాణం. నిర్వేదంగా ఉంటే కర్మలు తగ్గిపోతాయి. జీవుడు మైనస్ కర్మ ఆహ్లాదం అవుతుంది. ఈ కర్మలే లేనిపోని సుఖదుఃఖాలు తెచ్చిపెడతాయి, అందుకని, "ఆహ్లాద స్థితిలో వుండుగాక" అని నిర్ణయం తీసుకోవాలి.

ఉగాది రోజున పంచాంగశ్రవణం చేస్తాము, పంచాంగశ్రవణంలో ఆదాయం, వ్యయం, రాజభోజం, అవమానం మాత్రేమే కాకుండా, ఒక క్రమపద్ధతిలో చదవాలని దైవజ్ఞులు నిర్ణయిస్తారు. ముందు గ్రహణాలు ఎక్కడున్నాయో చెప్తారు. ఇది చాలా ముఖ్యం. ఎందుకంటే, ఈ గ్రహణసమయంలో మంత్రం వున్నా లేకపోయినా భగవత్ జపం చేసుకుంటే, కనీసం "ఓం నమఃశివాయ","ఓం నమో నారాయణాయ" లేకపోతే ఏదైనా మంత్రం జపం చేస్తే ఉపయోగం ఎక్కువ. ఆ సమయంలో భూమి ఆకర్షణశక్తి తక్కువ వుంటుంది. కాబట్టి, మంత్రానికి విలువ పెరిగి అక్షరలక్షలు అవుతుంది అని మంత్రశాస్త్రం చెపుతోంది.

తరువాత సంక్రాంతి పురుషుడిని వర్ణిస్తారు. సంక్రాంతి పురుషుడు అంటే రాబోయే సంవత్సరం సూచించే ఊహాచిత్రం. సంక్రాంతి పురుషుడి కళ్ళు దయకి చిహ్నం, నోరు వాక్ శుద్ధికి చిహ్నం, వక్షస్థలం కరుణకి చిహ్నం. ఇలాగ ఒక్కక్క అంగం ఒక్కో తత్త్వానికి చిహ్నం.

తరువాత, దేశానికి ఎక్కడెక్కడ ఒడుదుడుకులు వచ్చే అవకాశం ఉందొ సూచించ బడుతుంది. వర్షాలు సరిగ్గా కురుస్తాయా, పంటలు సరిగ్గా పండుతాయా, రాజకీయాల్లో స్థిరత్వం వుంటుందా ఇలాంటివి అన్ని ఆ వర్ణనలో వస్తాయి. కాబట్టి, ముందు దేశం గురించి ఆలోచించాలి అని కూడా పంచాంగశ్రవణం చెప్తుంది.

స్థూలశరీరం ఒకటే చాలదు, సూక్ష్మశరీరం అని మనకి రెండో శరీరం వుంది. ఇది వచ్చే జన్మలకి సంకేతం. ఉగాది నాడు మావిడాకులు కట్టుకుంటాం, కొత్త బట్టలు వేసుకుంటాం, మంచి సంగీతం వింటాం, పిండి వంటలతో విందు భోజనం బంధు, మిత్రులతో కలిసి తింటాం, కవి సమ్మేళనాలు వింటాం, హాస్య ఛలోక్తులు, హాస్య ప్రసంగాలు వింటాం. వసంతకాలంలో అంతా సస్యశ్యామలంగా ఉంటుంది.

పంచాంగశ్రవణం చేసి ప్రమాణాలు ఎలా చేసుకున్నామో, అలాగే కొన్ని జీవిత నియమాలు కూడా ఏర్పరుచుకోవాలి.
మొదటి నియమం: మితాహారం... అంటే మనం తినే ఆహారం అదుపులో, కొలతలో ఉండడం. మితంగా భుజించాలి. మిగిలిన ఆహారం ఆకలితో వున్నవారికి పెట్టాలి. మనం మన కోసమే కాకుండా, ఆకలితో వున్న మరొక్క వ్యక్తికైనా సహాయం చేస్తామని ప్రమాణం తీసుకోవాలి.

రెండవ నియమం: ప్రియ ఆహారవర్జితం. చాలాఇష్టమైన ఏదైనా (ఆహారమైనా, వస్తువైనా, మనిషైనా, సంఘటనైనా, స్థలమైనా) వ్యామోహంలో పడేస్తుంది. మనకి వదలడానికి కుడా శక్తి కావాలి. చాలామందికి పొందడానికి వున్నశక్తి వదిలెయ్యడానికి ఉండదు. ఇది సాధించడానికి ఉగాదినాడు మనకి అత్యంత ఇష్టమైన వంటకం వండి, మనం తినకుండా మిగతావారికి పెట్టాలి. మన మనస్సు మనల్ని తినమని ఎంతచెప్పినా, మనం వేరేవారికి పెట్టి, వాళ్ల ఆనందంలో మన ఆనందం చూడాలి. ఎదుటి మనిషి ఆనందంలో మన ఆనందం చూడడం ఎంతోగొప్ప ఉపాసన. అష్టపాశాల విముక్తి కలిగినట్లు మనమీద మనకి కంట్రోల్, ఇంద్రియ నిగ్రహం కుడా వస్తుంది దీనివల్ల.

మూడవ నియమం: మిత భాషణం. మనలో డెబ్బైఐదు శాతం ఎనర్జీ మాటల్లో వెళ్ళిపోతుంది. అందులో తొంభైఎనిమిది శాతం ప్రపంచం గురించి, మిగతాది మనగురించి. అలా కాకుండా, మనలో మనమే మాట్లాడుకోవాలి. నాలో నేనే రమిస్తూ, “జగమంత కుటుంబం నాది, ఏకాకి జీవితం నాది" లాగ ఉండాలి. "స్వాత్మానందలవీభూత" అన్నట్టు మనలో మనమే మాట్లాడుకుంటూ ఉండాలి. రమణ మహర్షి అంటారు, మానవుడు పుట్టేటప్పుడు "కో హం?" అన్నప్రశ్నతో పుట్టేడట. ఆ "కో హం?" అనే పదమే, మనకు "కువా కువా కువా" అన్నట్లుగా వినపడుతున్నది. పుట్టినజీవి, వాడెవడో తెల్సుకునేటప్పటికి జీవితం అయిపోతుంది. అయిపోయిన తరువాత "సోహం" అని తెలుస్తుంది. అది ముందే తెలిస్తే, మన జీవితం బ్రహ్మాండంగా ఉంటుంది. ముందే తెలియడానికి మిత భాషణం అన్న నియమం పెట్టుకుని ప్రపంచంతో మాట్లాడడానికి ఉపయోగించే శక్తి మనలో మనమే ప్రశ్నలు వేసుకుంటూ, "నేను ఎవరు?", "ఈ చూసేది ఎవరు?", "ఈ చూడబడేది ఏమిటి?", "ఈ సుఖదుఃఖాలు ఎవరు అనుభవిస్తున్నారు?", "నేను ఎందుకోసం వచ్చాను?", "మరణం తరువాత నేను ఎక్కడికి వెళ్తాను?", "నాకు మరోజన్మ వుందా?", "ఇవన్నీ మరోజన్మకి తీసుకెళ్ల బడతాయా?", "పుణ్యం అంటే ఏమిటి?", "పాపం అంటే ఏమిటి?" ఇలాగ మనలో మనమే తెగని ప్రశ్నలు వేసుకోవాలి. ముందర సంవత్సరం పది వాక్యాలు పలికితే, ఈ సంవత్సరం నించి ఒక వాక్యం పలకాలని, ముందు సంవత్సరం ఒక వాక్యం పలికితే, ఈ సంవత్సరం ఒక పదం పలకాలని, ముందు సంవత్సరం ఒక పదం పలికితే ఈ సంవత్సరం మౌనంగా ఉండాలని నిర్ణయం తీసుకోవాలి. ఇది పూర్తిగా సాధించలేకపోయినా లక్ష్యంగా పెట్టుకోవాలి.

నాల్గవ నియమం: భూశయనం. దీనికి "బ్రహ్మచర్యం, భూశయనం" ఉండాలని నెలమీద చాపవేస్కుని పడుకోవడం ఒక అర్ధం. కానీ నిజమైన అర్ధం, ఆంతర్యం ఏంటంటే మనం మన తల్లి గర్భం నుండి భూమి మీద పడినప్పుడు భూశయనం అయ్యింది. అప్పుడు భూమి మీద పడినట్టు లెక్క. అప్పుడువున్న అహంకార రహిత స్థితిని గుర్తు చేసుకుంటూ ఉండాలి.

ఆ విధంగా ఉగాదినాడు తీసుకున్న ప్రమాణాలు: మిత ఆహారం, ప్రియ ఆహార వర్జితం, మిత భాషణం, భూశయనం - ఈ నాలుగూ కుడా వీలు ఉన్నంతవరకు ఈ సంవత్సరం అంతా పాటించగలిగితే జీవితం వసంతాలతో నిండిపోతుంది. అంటే వసంత కాలంలో వున్న ఆనందం, వసంతకాలంలో వున్న నూతనత్వం "నిత్యయవ్వనా మదశాలిని" లా ప్రతి రోజు పండగలాగే వుండే గొప్ప జీవితం లభిస్తుంది అనడంలో సందేహం లేదు.

# వర్ణమాతృకా న్యాసం

మాతృక బీజాక్షరాలు అని పిలువబడే సంస్కృత వర్ణమాలలోని 50 అక్షరాలను ఒక ప్రత్యేక పద్ధతిలో పఠించడాన్ని వర్ణమాతృకా న్యాసము అంటారు. దీని వలన మనం మాట్లాడే మాటల స్వచ్ఛత పెరుగుతుంది. చక్కని సంభాషణం అలవాటు అయ్యేందుకు శక్తివంతమైన క్రియ ఈ వర్ణమాతృకా న్యాసము. ఈ అభ్యాసం చాలా సులభం. కానీ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ముఖ్యంగా యువతకు ఉపయోగకరంగా ఉంటుంది.

"వర్ణ" అనే పదానికి 'అక్షరం' మరియు 'రంగు' అనే రెండు అర్థాలు ఉన్నాయి. అయితే ఈ సందర్భంలో "వర్ణ" అనేది సంస్కృత వర్ణమాలలోని అక్షరాలను సూచిస్తుంది, వీటిలో ప్రస్తుతం 50 ఉన్నాయి.

# గురువాణి

శ్రీవిద్యా సాధన

లలితా సహస్రనామం ప్రకారం, "అ" మరియు "క్ష" మధ్య మాట్లాడే ప్రతి అక్షరంలోనూ జగన్మాత ప్రాణ శక్తి గా ఉంటుంది. "**దంష్ట్రో జ్వలా అక్షమాలాది ధరా రుధిర సంస్థితా**" అని చెప్పబడింది. అలాగే ఈశ్వరుని చిత్ శక్తి అష్టోత్తర శత నామంలో, "అకారాది క్షకారాంత వైఖరీ వాక్ స్వరూపాయ నమః" అని చెప్పినట్లు, చిత్ శక్తి ప్రేరేపణకు ఈ వర్ణమాతృకా న్యాసము ఎంతో సహకరిస్తుంది.

యోగ శాస్త్రం ప్రకారం, శివుని యొక్క శక్తి, బుద్ధి సంకేత తరంగాల రూపంలో సహస్రారం నుండి క్రిందికి ప్రయాణించినప్పుడు, అదే సమయంలో అమ్మవారి శక్తి మానసిక, శారీరక శక్తి రూపంలో మూలాధారం నుండి పైకి ప్రయాణిస్తుంది. విశుద్ధి చక్రం వద్ద ఈ శివ శక్తుల కలయిక కారణంగా, స్వరపేటిక గర్భము దాల్చి వాక్కు అనే శక్తి జన్మించి, ముఖ మండలం ద్వారా బయటికి వస్తుంది. అనగా మనం మాట్లాడే ప్రతి మాటా, శివశక్తి స్వరూపమే అని అర్థం చేసుకోవాలి.

ఈ వాక్కు ఎవరికైనా లోపించినప్పుడు(సరిగా మాట్లాడలేకపోవడం), ఆ లోపాన్ని సరిదిద్దడానికి పఠించే మంత్రం, ఏమిటంటే

**"విష్ణుర్ యోనిం కల్పయతు త్వష్టా రూపాణి పిగ్ంశతు**
**ఆసిం చతు ప్రజాపతిర్ ధాతా గర్భం దదాతుతే**
**గర్భం దేహి సినీవాలి గర్భం దేహి సరస్వతి**
**గర్భం తే అశ్వినౌ దేవా వా దత్తాం పుష్కరః ప్రజాః నమః"**

ఈ మంత్రం ద్వారా శివుడు మరియు శక్తి యొక్క ఐక్యతను శిశువుగా భావించే శబ్దానికి జన్మనివ్వమని అడుగుతున్నాము. మనం మాట్లాడే ప్రతిసారీ ఒక అర్థంతో మాటలు గర్భం దాల్చుతున్నాయని, అలా సృష్టించిన శబ్దమే పరమాత్మ స్వరూపమని తెలుసుకోవాలి.

మన శరీరంలోని వివిధ భాగాల ద్వారా విశ్వ శక్తిని బదిలీ చేయడాన్ని న్యాసం అని చెప్పవచ్చును. కర న్యాసం మరియు అంగ న్యాసములలో భౌతిక స్పర్శ కూడా ఒక భాగము. కానీ మాతృక న్యాసం భౌతిక స్పర్శ లేకుండా చేయాలి. మాతృకా న్యాసంలో, అక్షరాలను ఉచ్చరించేటప్పుడు ఉత్పన్నమయ్యే ధ్వని తరంగాలు వ్యక్తి యొక్క నాడీ మండలంపై పనిచేస్తాయి. ఇది శరీరంలోని శక్తి మార్గాల నెట్‌వర్క్ అని చెప్పవచ్చును.
ఇప్పుడు వర్ణమాల గురించి తెలుసుకుందాము.

క్రింద ఇవ్వబడిన 16 అచ్చు అక్షరములను మాతృకా బీజాక్షరములు అని అంటారు.

| Telugu | Devanagari | IAST |
|---|---|---|
| అం నమః | अं नमः | Aṁ Namaḥ |
| ఆం నమః | आं नमः | Aaṁ Namaḥ |
| ఇం నమః | इं नमः | Im Namaḥ |
| ఈం నమః | ईं नमः | Īm Namaḥ |
| ఉం నమః | उं नमः | um Namaḥ |
| ఊం నమః | ऊं नमः | ūm Namaḥ |
| ఋం నమః | ऋं नमः | ṛm Namaḥ |
| ౠం నమః | ॠं नमः | ṝm Namaḥ |
| ఌం నమః | ऌं नमः | ḷm Namaḥ |
| ౡం నమః | ॡं नमः | ḹm Namaḥ |
| ఏం నమః | एं नमः | em Namaḥ |
| ఐం నమః | ऐं नमः | aim Namaḥ |
| ఓం నమః | ओं नमः | Om Namaḥ |
| ఔం నమః | औं नमः | aum Namaḥ |
| అః నమః | अं नमः | aṃ Namaḥ |
| అహం నమః | अः नमः | aḥm Namaḥ |

క్రింద ఇవ్వబడిన  క వర్గము లోని అక్షరములు తాండవ నృత్యము జరుగుచున్నప్పుడు ఉద్భవించే శివుని యొక్క అపారమైన శక్తికి సంకేతములు.

| Telugu | Devanagari | IAST |
|---|---|---|
| కం నమః | कं नमः | kam Namaḥ |
| ఖం నమః | खं नमः | kham Namaḥ |
| గం నమః | गं नमः | gam Namaḥ |
| ఘం నమః | घं नमः | gham Namaḥ |
| ఙం నమః | ङं नमः | ṅam Namaḥ |

క్రింద ఇవ్వబడిన చ వర్గములోని అక్షరములు అమ్మవారి లాస్య నృత్యము చేయునప్పుడు ఉద్భవించే అమ్మవారి శక్తికి సంకేతములు.

| | | |
|---|---|---|
| చం నమః | चं नमः | cam Namaḥ |
| ఛం నమః | छं नमः | cham Namaḥ |
| జం నమః | जं नमः | jam Namaḥ |
| ఝం నమః | झं नमः | jham Namaḥ |
| ఞం నమః | ञं नमः | ñam Namaḥ |

క్రింద ఇవ్వబడిన ట వర్గము లోని అక్షరములు శివుని శక్తికి సేంకేతములు.

| | | |
|---|---|---|
| టం నమః | टं नमः | ṭam Namaḥ |
| ఠం నమః | ठं नमः | ṭham Namaḥ |
| డం నమః | डं नमः | ḍam Namaḥ |
| ఢం నమః | ढं नमः | ḍham Namaḥ |
| ణం నమః | णं नमः | ṇam Namaḥ |

క్రింద ఇవ్వబడిన త వర్గములోని అక్షరములు శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి శక్తికి సంకేతములు.

| | | |
|---|---|---|
| తం నమః | तं नमः | tam Namaḥ |
| థం నమః | थं नमः | tham Namaḥ |
| దం నమః | दं नमः | dam Namaḥ |
| ధం నమః | धं नमः | dham Namaḥ |
| నం నమః | नं नमः | nam Namaḥ |

క్రింద ఇవ్వబడిన ప వర్గము లోని అక్షరములు శివుని శక్తికి సేంకేతములు.

| | | |
|---|---|---|
| పం నమః | पं नमः | pam Namaḥ |
| ఫం నమః | फं नमः | pham Namaḥ |
| బం నమః | बं नमः | bam Namaḥ |
| భం నమః | भं नमः | bham Namaḥ |
| మం నమః | मं नमः | mam Namaḥ |

# గురువాణి

శ్రీవిద్యా సాధన

క్రింద ఇవ్వబడిన త వర్గములోని అక్షరములు శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి శక్తికి సంకేతములు.

| | | |
|---|---|---|
| యం నమః | यं नमः | yam Namaḥ |
| రం నమః | रं नमः | ram Namaḥ |
| లం నమః | लं नमः | lam Namaḥ |
| వం నమః | वं नमः | vam Namaḥ |

క్రింద ఇవ్వబడిన 5 అక్షరములు శివుని తాండవము, శక్తి యొక్క లాస్య నృత్యము – ఈ రెండింటి సంయోగము ద్వారా ఉద్భవించు శక్తికి సంకేతములు.

| | | |
|---|---|---|
| శం నమః | शं नमः | śam Namaḥ |
| షం నమః | षं नमः | ṣam Namaḥ |
| సం నమః | सं नमः | sam Namaḥ |
| హం నమః | हं नमः | ham Namaḥ |
| క్షం నమః | क्षं नमः | ksham Namaḥ |

**ఉపయోగములు**

ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, వర్ణ మాతృక న్యాసం చేసినప్పుడు, అది ఒక వ్యక్తిలోని పురుష మరియు స్త్రీ శక్తిని సమతుల్యం చేస్తుంది. పురుష శక్తి మీకు అవసరమైన అహాన్ని ఇస్తుంది. అహం ఎందుకు? అవసరం అని మీరు ఆశ్చర్యపోవచ్చు. బ్రతకాలంటే కొంచెం అహం ఉండాలి. పురుష శక్తి వ్యక్తికి అవసరమైన స్థాయిలో అహాన్ని అందిస్తుంది, ఇది జీవించడానికి ముఖ్యమైనది. స్త్రీ శక్తి కరుణ, సహనం మరియు షరతులు లేని ప్రేమను అందిస్తుంది. ఈ రెండు శక్తులను సమతుల్యం చేయడం ద్వారా, వర్ణ మాతృక న్యాసం మనకు మంచి ప్రయోజనాన్ని కలిగిస్తుంది.

మనం మాట్లాడే మాటలు కొన్ని మంచి లక్షణాలు కలిగి ఉండటం ద్వారా, వినుటకు హాయిగాను, సులభముగా అర్థమయ్యే రీతిలోను ఉంటాయి. అటువంటి "మృదు, మధుర, సరళ, గంభీర" సంభాషణం మనకు అలవాటు అవటానికి వర్ణమాతృకా న్యాసం ఉపయోగపడుతుంది. మంత్రములను అందరూ గౌరవించినట్లే, మన మాటలను కూడా గౌరవించే స్థాయికి మన వాక్కు చేరుకోవటానికి ఈ న్యాసం సహకరిస్తుంది. మనం చెప్పే ప్రసంగముల యొక్క నాణ్యత మెరుగుపడి, మరింత ఆకర్షణీయంగా మారి, మాట్లాడే వ్యక్తిని మంచి వక్తగా మారుస్తుంది, పబ్లిక్ స్పీకర్‌లు, ఉపాధ్యాయులు మొదలైన వారికి ఎవరికైనా ఉపయోగపడుతుంది. మనం మాట్లాడేటప్పుడు, వచ్చే ధ్వనిపై దృష్టి పెట్టాలి. అంతర్గతంగా, పంచ తన్మాత్రలలో ఒకటైన శబ్దాన్ని పూజించాలి. తన్మాత్రలు అంటే శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు.

# గురువాణి

శ్రీవిద్యా సాధన

**ఉపయోగములు**

ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, వర్ణ మాతృక న్యాసం చేసినప్పుడు, అది ఒక వ్యక్తిలోని పురుష మరియు స్త్రీ శక్తిని సమతుల్యం చేస్తుంది. పురుష శక్తి మీకు అవసరమైన అహాన్ని ఇస్తుంది. అహం ఎందుకు? అవసరం అని మీరు ఆశ్చర్యపోవచ్చు. బ్రతకాలంటే కొంచెం అహం ఉండాలి. పురుష శక్తి వ్యక్తికి అవసరమైన స్థాయిలో అహాన్ని అందిస్తుంది, ఇది జీవించడానికి ముఖ్యమైనది. స్త్రీ శక్తి కరుణ, సహనం మరియు షరతులు లేని ప్రేమను అందిస్తుంది. ఈ రెండు శక్తులను సమతుల్యం చేయడం ద్వారా, వర్ణ మాతృక న్యాసం మనకు మంచి ప్రయోజనాన్ని కలిగిస్తుంది.

మనం మాట్లాడే మాటలు కొన్ని మంచి లక్షణాలు కలిగి ఉండటం ద్వారా, వినుటకు హాయిగాను, సులభముగా అర్థమయ్యే రీతిలోను ఉంటాయి. అటువంటి "మృదు, మధుర, సరళ, గంభీర" సంభాషణం మనకు అలవాటు అవటానికి వర్ణమాతృకా న్యాసం ఉపయోగపడుతుంది. మంత్రములను అందరూ గౌరవించినట్లే, మన మాటలను కూడా గౌరవించే స్థాయికి మన వాక్కు చేరుకోవటానికి ఈ న్యాసం సహకరిస్తుంది. మనం చెప్పే ప్రసంగముల యొక్క నాణ్యత మెరుగుపడి, మరింత ఆకర్షణీయంగా మారి, మాట్లాడే వ్యక్తిని మంచి వక్తగా మారుస్తుంది, పబ్లిక్ స్పీకర్‌లు, ఉపాధ్యాయులు మొదలైన వారికి ఎవరికైనా ఉపయోగపడుతుంది. మనం మాట్లాడేటప్పుడు, వచ్చే ధ్వనిపై దృష్టి పెట్టాలి. అంతర్గతంగా, పంచ తన్మాత్రలలో ఒకటైన శబ్దాన్ని పూజించాలి. తన్మాత్రలు అంటే శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు.

వర్ణ మాతృక న్యాసం సాధన యొక్క రెండవ ప్రయోజనం ఏమిటంటే, విగ్రహాలు మరియు యంత్రాలకు చేసే బాహ్య ఆరాధన నుండి బయటకు వచ్చి, అంతరాత్మపై దృష్టి కేంద్రీకరించడంలో ఇది సహాయపడుతుంది. ఒకరి స్వంత ధ్వనిపై దృష్టి పెట్టడం ద్వారా మరియు ధ్వని శక్తిని జగన్మాతగా ఆరాధించడం ద్వారా, ఇది అంతరాత్మతో గాఢమైన సంబంధాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది.

వర్ణమాల మాతృకా న్యాసం తరచుగా ఆచరించడం వల్ల వాక్ శుద్ధి, వాక్ సిద్ధి గుణాలు వృద్ధి చెందుతాయని, పూజ్య గురువులు శ్రీ అమృతానంద నాథ సరస్వతి గారు చెప్పారు. అనగా, ఇది అభ్యాసం చేసిన వ్యక్తి, తన భావాలను స్పష్టంగా మరియు ప్రభావ వంతంగా వ్యక్తీకరించే సామర్థ్యాన్ని పొందవచ్చును.

అందువల్ల శ్రీవిద్యలో వర్ణ మాతృకా న్యాసం ఒక ముఖ్యమైన అభ్యాసంగా పరిగణించబడుతుంది. అదనంగా, షట్చక్ర జపం చేస్తున్నప్పుడు కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

ఆ యా చక్రాలలోని దళాలలో, సంబంధిత అక్షరాలను దర్శిస్తూ, "అ" నుండి "క్ష" వరకు ఉన్న అన్ని అక్షరాలను వరుసలో పఠించి, మరలా చివరి నుండి మొదటికి – అనగా విలోమంగా పఠించడం ద్వారా అభ్యాసం మెరుగై, మంచి వక్తగా మారే అవకాశం ఉన్నది.

"ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌం గం గణపతయే వర వరద సర్వ జనం మే వశమానయ స్వాహా!" వంటి మంత్రాలను పఠించేటప్పుడు, మీరు కనీసం కొన్ని సార్లైనా ప్రతి అక్షరంపై దృష్టి పెట్టగలిగితే వర్ణమాతృకా న్యాసం యొక్క శక్తి స్పష్టంగా కనిపిస్తుంది. ఎందుకంటే శబ్దం లోపలి నుండి ఉద్భవించింది. మరియు శబ్దానికి మూలం తల్లి. స్వర పేటిక ద్వారా ధ్వనిని పుట్టించి, అదే ధ్వనిని మరలా మనం వినేటట్లు చేసే జగన్మాత యొక్క శక్తిని గురించి మనం ఈ విధంగా అవగాహన పెంపొందించుకోవచ్చును.ఇక్కడ వ్యక్తి సాక్షి మాత్రమే! చేయిస్తున్నదీ, చేయించుకుంటున్నదీ రెండూ జగన్మాతయే.

జపం, ఆచారాలు మరియు హోమాలు వంటి బాహ్య పూజలు క్రమశిక్షణను అందిస్తాయి. విశ్వవ్యాప్తమైన తల్లిపై ప్రాథమిక నమ్మకాన్ని ఇస్తాయి. అయితే, లలితా సహస్రనామంలో "అంతర్ముఖ సమారాధ్యా బహిర్ ముఖ సుదుర్లభా" అని చెప్పినట్లుగా, లోపలికి వెళ్లడం ముఖ్యం. ఎందుకంటే బాహ్య పూజల ద్వారా తల్లి యొక్క అనుగ్రహాన్ని అనుభవించడంలో ఎక్కువ కాలం పట్టవచ్చును. మరియు కష్టంగా కూడా ఉండవచ్చును.

లోపలికి దృష్టిని కేంద్రీకరించడం, వర్ణమాల న్యాసం లేదా షట్ చక్ర జపం చేయడం ద్వారా, మనం అంతర్గత శాంతిని పొందవచ్చు. అయితే ఈ ఫలితం, మనం చేసే సాధన మొత్తంపై ఆధారపడి ఉంటుంది. ఆ మంత్రం చదివేటప్పుడు మాత్రమే కాకుండా, సాధారణ సమయాల్లో కూడా ధ్వని శక్తిని ఆరాధించడం ప్రారంభిస్తారు. ఇది అత్యున్నతమైన ఆరాధనగా పరిగణించబడుతుంది. ఇదే నాద బ్రహ్మ సాధన. దీనివలన, జీవ బ్రహ్మైక స్థితి ఏర్పడుతుంది.

**విధానం:**

వర్ణమాల న్యాసం అనేది సాంప్రదాయ పూజ కాదు కానీ యోగాభ్యాసం, ఇది సాధకుని అంతర్గత శక్తిని పెంచే లక్ష్యంతో ఉంటుంది. ఈ అభ్యాసాన్ని నిర్వహించడానికి నిర్దిష్ట సమయం లేదు, అవకాశం దొరికినప్పుడల్లా ఇది చేయవచ్చు, సాధారణంగా దీనికి 5 నుండి 10 నిమిషాలు మాత్రమే పడుతుంది.

వర్ణ మాతృక న్యాసాన్ని అభ్యసిస్తున్నప్పుడు, మొదట్లో అక్షరాల ధ్వనిపై దృష్టి పెట్టాలి. అభ్యాసం పురోగమిస్తున్నప్పుడు, శబ్ద మరియు రూప అనే రెండు తన్మాత్రలమీద దృష్టి పెట్టడం చేయాలి.

ఇది ఎలాగంటే, చక్రముల సరైన రంగు మరియు ఆకృతులను దర్శిస్తూ, వాటి దళాలలో వర్ణమాలలను దృశ్యమానం చేయడం ద్వారా, మరింత శక్తిని పొందవచ్చును. అక్షరముల యొక్క రూపములో కనపడే వంపులను అనుసరించి మన దృష్టి క్షణ మాత్రంలో సంచరించడం ద్వారా అద్భుత శక్తిని పొందవచ్చును. ఈ శక్తి నిర్దిష్ట నాడీ మండలాన్ని ఉత్తేజపరుస్తుంది.

తదుపరి దశలో, సరైన చక్రంలోని అక్షరాలను భావిస్తూ, దర్శించే ప్రయత్నం చేయాలి. ఈ దృశ్యమానం(విజువలైజేషన్) చక్రాలను శక్తివంతం చేయడానికి మరియు మరింత ఉన్నత స్థితిని సృష్టించడానికి సహాయపడుతుంది.

వర్ణమాల మాతృక న్యాసం యొక్క శక్తిని పెంపొందించడానికి ఈ క్రింది చర్యలు తీసుకోవాలి:

1. "అ" నుండి "క్ష" వరకు వరుసగా, మరియు "క్ష" నుండి "ఆ" విలోమంగా అక్షరాలను గుర్తుంచుకోవడానికి ప్రయత్నం చేయాలి.
2. ప్రారంభంలో “అం నమః” నుండి “క్షం నమః” అక్షరాలను చదవడం ద్వారా అభ్యాసాన్ని ప్రారంభించాలి.
3. ఇలా చెప్పడం బాగా అలవాటు అయిన తరువాత తదుపరి దశకు వెళ్లాలి. అంటే, "క్ష" నుండి "అ" వరకు విలోమంగా అక్షరాలను చెప్పడం ప్రారంభించాలి.
4 దేవనాగరి లిపిలోని అక్షరాలను చక్రాల సరైన దళముల స్థానంలో దర్శించే ప్రయత్నం చేయాలి.
ఈ విధంగా వర్ణ మాతృకా న్యాసములో మూడు విషయాలపై ధ్యాస నిలపవలెను.
ఈ మూడు అంశాలు వర్ణమాల మాతృక న్యాసం యొక్క శక్తిని పెంచుతాయి.

# గురువాణి

శ్రీవిద్యా సాధన

**అక్షరములు, సంబంధిత చక్రములు, సంబంధిత రంగుల గురించిన వివరాల పట్టిక:**

| చక్రము | రంగు | బీజాక్షరములు | రూపం |
|---|---|---|---|
| ఆజ్ఞా చక్రము | ఊదా రంగు | హ నుండి క్ష వరకు |  |
| | | | |
| విశుద్ధి చక్రము | నీలము రంగు | ""అ"నుండి "అః" వరకు " |  |
| అనాహత చక్రము | ఆకుపచ్చ రంగు | ""క" నుండి "ఠ" వరకు " |  |
| మణిపూర చక్రము | పసుపు రంగు | ""డ" నుండి "ఫ" వరకు " |  |
| స్వాధిష్ఠాన చక్రము | నారింజ రంగు | ""బ" నుండి "ల" వరకు " |  |
| మూలాధార చక్రము | ఎరుపు రంగు | ""వ" నుండి "స" వరకు " |  |



సంపుటి -1 సంచిక -7

# బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయం

భారత దేశం దేవాలయాల నిలయం అన్న విషయం తెలిసిందే. ముక్కోటి దేవతలు ఉన్న ఈ దేశంలో మొదటి పూజ మాత్రం ఆ వినాయకుడికే చేస్తారు. అటువంటి వినాయకుడు కొలువై ఉన్న ఒక దేవాలయం, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. దేశ విదేశాల నుంచి ఇక్కడకు వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అందుకు కారణం ఆ ఆది దేవుడి చెవిలో మన కోరికలను నేరుగా చెప్పుకోవడానికి వీలు ఉండటమే. దేశంలో మరెక్కడా ఇలా వినాయకుడి చెవిలో కోరికలను చెప్పుకోవడానికి వీలు కాదు.



### బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయం

విశిష్టమైన ఈ గణపతి దేవాలయం ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లా బిక్కబోలు అనే గ్రామంలో ఉంది. అత్యంత శక్తిమంతుడిగా పేరొందించిన ఈ వినాయకుడు స్వయంభువుడు. అంటే భూమి నుంచి తనంత తానుగా జన్మించినవాడని అర్థం.

ఈ వినాయకుడి మహిమలు తెలిసి క్రీస్తుశకం 840లో చాళుక్యులు ఈ వినాయకుడికి సుందరమైన దేవాలయాన్ని నిర్మించారని స్థానిక రాతిశాసనాలు స్పష్టం చేస్తున్నాయి. స్థానిక కథనాన్ని అనుసరించి ఈ దేవాలయం మొదట్లో భూమిలోకి కూరుకుపోయి ఉండేదని చెబుతారు.

తరువాత భూమి నుంచి బయటికి వచ్చిన ఈ దేవాలయం రోజురోజుకు పరిమాణంలో పెరుగుతూ ఉండేది. ఇప్పటికీ ఈ పెరుగుదలను మనం గమనించవచ్చు. అంతేకాకుండా ఈ దేవాలయంలో వినాయక విగ్రహానికి ఉన్న తొండం కుడివైపునకు ఉంటుంది.

ఒకరోజు స్వామివారు నేరుగా ఒక వ్యక్తికి కలలోకి వచ్చి తాను ఉన్న చోటును వివరించాడు. అటు పై ఆ భక్తుడు ఈ విషయాన్ని తన స్నేహితుల ద్వారా భక్తులకు తెలియజేశాడు. దీంతో గ్రామస్తులంతా కలిసి ఈ విగ్రహాన్ని వెలికి తీసినట్లు చెబుతారు.

ఇది చాలా అరుదైన విషయం. ముఖ్యంగా ఈ దేవాలయానికి వచ్చే భక్తులు తమ కోర్కెలను స్వామి వారి చెవిలో చెబుతారు. అటు పై ముడుపులు కట్టుకొంటారు. ఇలా చేయడం వల్ల చాలా కాలంగా నెరవేరని తమ కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.

అదే విధంగా ఇక్కడ ఉన్న నంది, భూలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకొంటే అన్ని పాపాలు హరించి పోతాయని భక్తుల నమ్మకం. ఈ బిక్కవోలు గ్రామంలో తూర్పు చాళుక్యులు నిర్మించిన అనేక దేవాలయాలు ఉన్నాయి.

క్రీస్తుశకం 849 నుంచి 892 మధ్య కాలంలో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన చాళుక్యరాజు 3వ గుణ విజయాదిత్య పేరు పై ఈ గ్రామానికి ఆ పేరు వచ్చినట్లు చెబుతారు. ఆయన కాలంలో నిర్మించిన అనేక దేవాలయాల్లో శ్రీ రాజ రాజేశ్వరీ దేవాలయం, శ్రీ చంద్రశేఖర స్వామి దేవాలయం ముఖ్యమైనవి.

రాజరాజేశ్వరీ దేవాలయంలోనికి ప్రవేశించిన వెంటనే దివ్యమైన అనుభూతి కలుగుతుంది. అదే విధంగా ఈ దేవాలయంలో విరభద్ర స్వామి, సుబ్రహ్మణ్యస్వామి తదితర దేవుళ్లకు కూడా దేవాలయాలు ఉన్నాయి.

**ఈ గుడిలోని వినాయకుడి చెవిలో కోరికలు చెబితే**

మనసులోని కోరికలు ఆ దేవాలయంలోని వినాయకుడి చెవిలో చెబితే నెరవేరుతాయట. వక్రతుండ మహాకాయ, కోటి సూర్య సమప్రభ, నిర్విఘ్నం కురుమేదేవా, సర్వ కార్యేషు సర్వదా అంటూ వేడుకుంటే కోరిన కోరికలను నెరవేరుస్తాడు. విఘ్నాలకు అధిపతిగా అగ్రపూజలందుకునే గణేశుడిని నిత్యం దేవతలు సైతం ఆరాధిస్తారంటే ఆయన శక్తి ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఆ స్వామి అన్ని చోట్లా కొలువై భక్తులకు అండగా ఉంటాడు.

**స్వామి వారి ప్రత్యేకతలు**

బిక్కవోలు శ్రీలక్ష్మీగణపతి స్వామి విగ్రహం 10 అడుగుల పొడవు, 6 అడుగుల వెడల్పున ఉంటుంది. భారీ కాయంతో ఉన్న స్వామి వారి తొండం కుడివైపు తిరిగి ఉండటం ఇక్కడి ప్రత్యేకత. నాగాభరణం, నాగ మొలతాడు, నాగ యజ్ఞోపవీతం, బిళ్లకట్టు పంచెతో సుఖాశీనులైన స్వామి వారు భక్తుల కోరికలు తీర్చే దేవుడిగా సుప్రసిద్ధుడు.



**రవాణా:**

రోడ్డు మార్గము
రాజమండ్రి నుండి 30 కిలోమీటర్లు ప్రయాణం
కాకినాడ నుండి 31 కిలోమీటర్లు ప్రయాణం.

విమాన మార్గము
దగ్గరలో ఉన్న మధురిపూడి విమానాశ్రయం ఇక్కడ నుండి 35 కిలోమీటర్ల దురంలో ఉన్నది.

రైలు మార్గము
దగ్గరలో ఉన్న సామర్లకోట రైల్వే స్టేషన్ ఇక్కడి నుండి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

గుడి సమయములు
ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు
సాయంత్రం 4 గంటల నుండి 9 గంటల వరకు

గుడి చిరునామా
బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయం,
బిక్కవోలు గ్రామం,
బిక్కవోలు మండలం
తూర్పు గోదావరి జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్
పిన్ కోడ్: 533344.

Phone: +91 83411 72934



# మనోధైర్యానికి అద్భుతమంత్రం

మనలో చాలా మంది కొన్నిసార్లు మనోధైర్యం కోల్పోతాం. అలాంటి పరిస్థితులలో ఏమి చేస్తే బయటపడవచ్చో 'శ్రీవిద్య' పరంగా పరిశీలిద్దాం.'రక్తబీజుడి' కథలో ఒక్కొక్క రక్తపు బొట్టు పడి, అనేకులుగా రక్తబీజాలుద్భవించి విజృంభించినప్పుడు, దేవతలు కూడా మనోధైర్యం కోల్పోయి అమ్మవారిని శరణు వేడుకుంటారు. ఈ కథలో దేవతలు సైతం మనోధైర్యం కోల్పోయారు. కేవలం మానవ మాత్రులమైన మనకు మనోధైర్యం కోల్పవడం అన్నది సాధారణమే కదా! మనోధైర్యం కోల్పోవడానికి ప్రధాన కారణం భగవంతుని మీద దృఢ విశ్వాసం లేకపోవడమే.

మనం ' నా జీవితం ఇంతవరకు బాగుంది, ఇక పైన కూడా బాగానే ఉంటుంది' అని అనుకోవాలి.మొదటి నుండి ఆధ్యాత్మిక మార్గంలో ఉండి, ధర్మ కార్యాలు చేస్తూ ఉంటే, మనోధైర్యం తగ్గకుండా ఉంటుంది. ధైర్యాన్ని కోల్పోవడానికైనా, పొందడానికైనా బయట ప్రపంచంలో మనకు ఎదురయ్యే సంఘటనలను ఆధారముగా చేసుకున్నాం. ఉదాహరణకు, పిల్లలు చెప్పిన మాట వినడం లేదు, పిల్లలకి మంచి కళాశాలలో చదువుకోడానికి అవకాశం రాలేదు, ఇలా రకరకాల కారణాలు.... కానీ ధైర్యం అనేది లోపల ఉంటుంది అందుకే గుండె ధైర్యం అన్నారు.

మన జీవితంలో వచ్చే ప్రతీ సమస్యని ఇంతకుముందు చాలా సార్లు ఎదుర్కొని బయటపడ్డాం. కానీ అది మర్చిపోయి, సమస్య వచ్చినప్పుడల్లా నిరాశకి లోనవుతాం. పనిచేసే కార్యాలయంలో పై అధికారి కొంచెం ఇబ్బంది పెడుతుంటే మనోధైర్యం కోల్పోయి, ఈ చిన్న విషయానికి కూడా జీవితం అంతం చేసుకుందాం అనే స్థితికి వెళ్ళిపోతారు. "నేను చెప్పినట్టే అంతా వినాలి , ప్రపంచంలో జరిగేవన్నీ నాకు అనుకూలంగా ఉండాలి" ఈ ధోరణిలో మన ఆలోచనా-విధానం ఉంటుంది. ఇది 'మణిపూర చక్రం' దగ్గర జరుగుతుంది. 'మణిపూరం' అధికార దాహానికి కేంద్రం.

మన జీవితంలో 95 శాతం మనం అనుకున్నవన్నీ చేయగలుగుతున్నాం, ఉదయాన్నే లేస్తున్నాం, కాలకృత్యాలు తీర్చుకుంటున్నాం, నచ్చినది హాయిగా తింటున్నాం , చక్కగా తయారై కార్యాలయాలకి వెళ్తున్నాం, కేవలం మిగిలిన ఆ 5 శాతం గురించే దిగులు చెందుతున్నాం. చండీ-పాఠం లో "**దృష్ట దోషే పి విషయే, మమత్వా కృష్ణ మానసా**" అని చెప్పబడింది. అనగా 'ఈ విషయం తలుచుకుంటే దుఃఖం వస్తుంది అని తెలిసినా అదే తలచుకుంటాం'.

## నివారణోపాయములు

ఎప్పుడూ 'ఉద్యోగం లేదు' అన్న విషయం గురించే ఆలోచిస్తాం కానీ 'ఊపిరి ఆడుతుంది', 'వెన్నెముక బాగానే పనిచేస్తుంది', 'చాలా మంది మనకు సహాయం చేసేవాళ్ళు ఉన్నారు కాబట్టి కృషి చేస్తే ఎలాగైనా ఉద్యోగం దొరుకుతుంది' అనే విధంగా మన ఆలోచన ఉండదు. ఇది తామసిక గుణం, ఈ స్థితి నుంచి మనల్ని రక్షించగలిగిన దేవత - "చండీ" అమ్మవారు.

చండీ మంత్రం : "**ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే**"

ఒక ముఖ్యమైన విషయం. ఈ మంత్రాన్ని ఔషధంలా భావించి, ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకుంటారనే ఉద్దేశమే కానీ ఏవో అతీంద్రియ శక్తులు సాధించడానికి కాదు. కేవలం ఒక సమస్యకు పరిష్కారంగా ఉపయోగించడం కోసం మాత్రమే, గోప్యం లేకుండా ఈ మంత్రం ఇక్కడ ప్రచురించబడుతున్నది. సమస్య యొక్క పరిష్కారమార్గంగా ఉపయోగించడానికి అందరికీ అర్హత ఉంది.

ఈ మంత్రం ఉచ్చరిస్తున్నప్పుడు మన మనోదృష్టిని ఈ క్రింది విధంగా నిలిపితే ఆ శక్తి యొక్క సంచలనం వల్ల చాలా బలం పొందుతావచ్చు. కుదరకపోతే సాధారణంగా కూడా ఈ మంత్రం చెప్పవచ్చు.

"ఐం" - కుడి నేత్రం
"హ్రీం" - ఎడమ నేత్రం
"క్లీం" - మూడవ నేత్రం
"చాముండాయై విచ్చే" - శిరస్సు

మంత్రంలోని "ఐం" సరస్వతీ బీజం , "హ్రీం" లక్ష్మీ బీజం , "క్లీం" గౌరీ బీజం.ఈ ముగ్గురి యొక్క సముదాయమైన "చాముండాయై" అమ్మవారిని "విచ్చే" అనగా ఆహ్వానిస్తున్నాను. ఇది నవాక్షరి మంత్రం. ఈ మంత్రం జపం చేయడం వల్ల సందేహం లేకుండా బలం వస్తుంది , ధైర్యం పెరుగుతుంది.

ఈ మంత్రాన్ని సాధ్యమైనంతవరకు తప్పులు లేకుండా పలకాలి ముఖ్యంగా "విచ్చే" అన్నప్పుడు , ఒకవేళ పొరపాటున తప్పు దొర్లినా భయపడవద్దు "అమ్మ" కరుణాస్వరూపం కదా! తప్పకుండా క్షమిస్తుంది.అందుకే " మంత్రహీనం, క్రియాహీనం, భక్తిహీనం" అని చివర్లో చెప్తున్నాం అంటే 'అమ్మా... పలికించేది నువ్వే పొరపాటున ఎక్కడైనా నాలిక తడబడిందంటే నువ్వే రక్షించాలి' అని.

గురువుగారు మంత్రం ఇచ్చారు కదా అని వేరే దానికి ఉపయోగించకుండా కేవలం ఈ సమస్యకే వినియోగించాలి. ఈ నవాక్షరి మంత్రాన్ని మనోధైర్యం కోల్పోయిన వాళ్ళు మాత్రమే ఎంత ఎక్కువ చేయగలిగితే అంత మంచిది. నాభి స్థానం (మణిపూర చక్రం) దగ్గర కేంద్రీకరించుకొని చెప్పినా కూడా అద్భుతమైన ఫలితాల్ని చూస్తారు.

ఉపాసన కాకుండా కేవలం క్లిష్ట పరిస్థితిలో మనల్ని మనం రక్షించుకోవడానికి ఈ మంత్రాన్ని ఉపయోగిస్తున్నందువల్ల నియమ నిబంధనలు ఏమీ లేవు. మన ఇంటికి అగ్ని ప్రమాదం జరిగితే "అగ్నిమాపక కార్యాలయం" వాళ్ళని ఫోన్లో సంప్రదించేటప్పుడు ఆర్తితో రక్షించమని పిలుస్తాం కానీ మర్యాదలు పాటించం కదా! సాధారణ స్థితికి, అత్యవసర పరిస్థితికి చాలా వ్యత్యాసం ఉంది. పరిస్థితిని బట్టి నియమ నిబంధనలు మారుతాయి.

# రాబోయే కార్యక్రమాలు

## పీఠంలో కార్యక్రమాలు

మార్చి 8: హోలీ
మార్చి 22: ఉగాది
మార్చి 30: శ్రీరామ నవమి




## శ్రీ విద్యా తరగతులు

మాడ్యూల్ 1 & 2

ఇంగ్లీష్: 10th, 11th & 12th మార్చ్, 5 pm - 9 pm.
తెలుగు: 17th, 18th & 19th మార్చ్, 5 pm - 9 pm.

Registration: https://srimeru.org/srividya-saadhana

# గురూజీతో నా అనుభవాలు

శ్రీమతి బిందు మీనన్



**శ్రీ మాత్రే నమః**

నేను, ఆగస్టు 2020లో శ్రీ విద్యా తరగతులకు (మాడ్యూల్ 1 & 2) మొదటిసారి హాజరై, శ్రీ విద్యా ఉపాసనలో దీక్ష పొందాను. 2018 నుండి, నేను శ్రీ విద్యా ఉపాసన గురించి అనేక కథనాలను చదువుతున్నాను. మరియు గురువు కోసం వెతుకుతున్నాను. ఒకరోజు యూట్యూబ్‌లో గురూజీ ఉపన్యాసాలు చూసి తడబడ్డాను. ఆ తర్వాత, దాదాపు రెండేళ్ళపాటు ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం నేను వాటిని వింటూనే ఉన్నాను. గురూజీ విద్యార్థులను స్వీకరిస్తున్నారని మరియు ఆన్‌లైన్ తరగతులకు బోధిస్తున్నారని నాకు తెలియదు. కానీ ఒక రోజు, ఉత్సుకతతో, నేను SVLCకి కాల్ చేసాను మరియు మరింత సమాచారం పొందగలిగాను మరియు ఆగస్టు 2020లో తరగతులకు నమోదు చేసుకోగలిగాను. ఇది నిజంగా ఉత్తేజకరమైనది.

ఆటిజంతో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రులుగా, నా జీవితం ఒత్తిడి మరియు ఆందోళనతో నడిచింది. అప్పుడప్పుడు విష్ణుసహస్రనామం మరియు లలితా సహస్రనామం చదవడం తప్ప నాకు ప్రార్థన చేయడానికి సమయం లేదు.

మొదటి రెండు మాడ్యూల్స్‌కి హాజరై ఆన్‌లైన్‌లో గురూజీతో ఇంటరాక్ట్ అవ్వడం చాలా అదృష్టంగా భావించాను. నేను మాడ్యూల్ 1 మరియు 2కి హాజరైనప్పటికీ, జపం చేయడం, నిత్య పూజలను ఒక క్రమపద్ధతిలో చేయడం నాకు ఖచ్చితంగా తెలియదు. కానీ గురూజీ చెప్పినట్లుగా, "సంకల్పం ఉన్నచోట, ఒక మార్గం ఉంటుంది." అని నేను నిశ్చయించుకుని, కాబట్టి నేను మాడ్యూల్ 1 మరియు 2 లో నేర్చుకున్న ప్రతిదాన్ని ఆచరణలో పెట్టగలిగాను. గణపతి మంత్రం మరియు బాల మంత్రం జపించడం వల్ల నాకు అపారమైన శాంతి మరియు ప్రశాంతత మరియు అమ్మతో అనుబంధం స్థిరపడింది. అది నా జీవితాన్ని మార్చివేసిందని చెప్పాలి.

గురూజీ ఒక అద్భుతమైన మార్గదర్శి. మన సాధనను ఎల్లప్పుడూ గమనిస్తూనే ఉంటారు. నా జీవితంలో వచ్చే ఒడిదుడుకులను ఆత్మ విశ్వాసంతో ఎదుర్కోవాలనే కొత్త ఉత్సాహం కలిగి, నా నిత్య జీవితం వసంతం లాగా అనిపించింది.

ఇది నా జీవితంలో అత్యుత్తమ దశ. ఆ జగన్మాత నన్ను అనుగ్రహించి, గురూజీ రూపంలో నాకు మార్గనిర్దేశం చేసినందుకు నేను అమ్మకు కృతజ్ఞతతో ఉంటాను.

శ్రీ విద్యను అభ్యసించడం వల్ల కలిగే అనుభవాలు చాలా ఉన్నప్పటికీ, సమర్థవంతమైన సాధన యొక్క నిజమైన ఫలం అది రోజువారీ జీవితాన్ని మార్చేస్తుంది. నా ఆధ్యాత్మిక సాధన పురోగమిస్తున్న కొద్దీ, నేను నా ఆలోచనలు, మాటలు మరియు పనులను విశ్లేషించుకోవడం ప్రారంభించాను. నేను మరింత శ్రద్ధ వహించడం ప్రారంభించాను. నేను అనుకున్న చిన్న ప్రపంచం విశాలంగా వ్యాపించడం నేను గమనించాను. నా ఆందోళనలు మరియు ఒత్తిడి చాలావరకు వెనుకకు వెళ్లిపోయాయి.ఎంతటి తీవ్ర సమస్య అయినా దానికి ఒక మార్గం ఉందని నేను ఆలోచించడం ప్రారంభించాను. "ఎలా చేయగలను" అనుకుంటూ, నాకు సహాయం చేసేవారికోసం ఎదురుచూస్తూ ఉండే బదులు "అవును, నేనే చేయగలను" అని, నాకు నేను చెప్పుకోగలిగాను. నా ప్రవర్తన మరియు తొందరపాటు వైఖరి మారింది. నా కుటుంబం లోని వ్యక్తులు, నాలో మార్పును చూడగలిగారు.

2021 సంవత్సరం, నవంబర్ నెలలో లో, గురూజీ మరియు గురు అమ్మ టెక్సాస్ కు వచ్చినప్పుడు నేను వారిని వ్యక్తిగతంగా కలుసుకోగలిగాను. నా ఆనందానికి అవధులు లేవు, కొద్దిసేపటికే వారిని కలుసుకోవడం నా అదృష్టంగా భావించాను. వారి ప్రేమ మరియు ఆప్యాయత నా సాధనలో ముందుకు సాగడానికి నాకు కొత్త శక్తిని ఇచ్చాయి. 2022లో, వారాహి తర్పణ మరియు రాజ శ్యామల యంత్ర పూజలతో శ్రీవిద్యా ఉపాసనలో నా ఆధ్యాత్మిక సాధనను మరింత ముందుకు తీసుకెళ్లగలిగాను. మరియు తరువాతి మాడ్యూల్స్‌కు వెళ్లగలిగాను. శ్రీ విద్య నాకు జీవిత మార్గంగా మారింది. అమ్మ ఆశీర్వాదంతో నా సమస్యలు చాలా చిన్నవిగా మారాయి. మరియు ఎప్పుడైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఏర్పడింది.

వీటన్నింటినీ మించి, ఎంతో శక్తివంతమైన గురు మంత్రం గురించి నేను క్లుప్తంగా చెప్పాలి. ఇది నా జీవితంలో గురువు యొక్క ఉనికిని గురించి నాకు తెలియజేస్తుంది. నేను మాడ్యూల్స్ 5 మరియు 6కి మారుతున్నప్పుడు గురు మంత్రం దీక్ష పొందాను. ఇది నాకు నిజంగా సహాయపడిన కొన్ని సందర్భాల్లో ఒకదాని గురించి ఇక్కడ తెలియజేస్తాను.

నేను నా కొడుకును అతని తరగతికి తీసుకువెళుతున్నప్పుడు, నాకు కడుపులో విపరీతమైన నొప్పి రావడం ప్రారంభించింది. నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా, నా కొడుకుకు ఆటిజం ఉంది మరియు అధిక స్థాయి ఆందోళన ఉంది, కాబట్టి భద్రతా కారణాల దృష్ట్యా కారును ఫ్రీవేలో ఆపడం ఒక ఎంపిక కాదు. గురు మంత్రాన్ని జపించడమే నా ఏకైక ఎంపిక. గురు మంత్రాన్ని బిగ్గరగా జపించడం ప్రారంభించాను. కేవలం కొద్ది నిమిషాల వ్యవధిలో, నా కడుపు నొప్పి నుండి ఉపశమనం పొంది, సురక్షితంగా నా గమ్యాన్ని చేరుకోగలిగాను.

నాకు సంభవించిన అనేక సందర్భాలలో ఇది ఒకటి మాత్రమే. నేను గురూజీ ఆశీస్సులతో మరియు దివ్య మాత శ్రీ లలితా త్రిపుర సుందరి అనుగ్రహంతో శ్రీ విద్యా ఉపాసనలో ముందుకు సాగాలని ఆశిస్తున్నాను. శ్రీ విద్య గురించి మార్గనిర్దేశం చేసిన గురూజీకి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. జగన్మాత అనుగ్రహంతో, నా శేష జీవితమంతా ఆయన శిష్యుడిగా కొనసాగాలని కోరుకుంటున్నాను.



# ఎలాంటి మంత్రాలు జపిస్తే ఏవిధమైన ఫలితాలు కలుగుతాయి?

మంత్రంవేరు, ఉపాసనవేరు, భక్తివేరు. ఈ మూడింటి లక్ష్యం ఒకటే. గృహిణులు ఏదో వంట-వార్పూ చేసుకుంటూ, 'లక్ష్మీం క్షీర సముద్ర రాజ తనయాం, శ్రీరంగ ధామేశ్వరీం' అంటూ శ్లోకాలు చదువుకున్నా సరిపోతుంది. లలితాసహస్రనామం చదువుకుంటే సరిపోతుంది. ఖడ్గమాల చదువుకుంటే సరిపోతుంది. కానీ, కొంతమందిని అమ్మవారు సెలెక్ట్ చేసుకుంటుంది. వాళ్లకి దీంతో పెద్ద తృప్తి ఉండదు. అలాగని ఏదో సాధించాలనే తపన కాదు. ఇంకేదో ఉపాసన చెయ్యాలి అనే కోరిక. అప్పుడు వారి దగ్గరకు ఒక గురువు వస్తాడు. ఆ గురువుకు కూడా వాళ్ళ విద్య విస్తరించాలి అన్న తపన ఉండటం వల్ల, సరియైన వ్యక్తి కోసం వారు వెతుకుతూ ఉంటారు. ఆ క్రమంలో వారు ఈ తపన పడే వ్యక్తిని ఎన్నుకుంటారు. అనగా, మంత్రం తన అంతట తాను వస్తుంది. లేదా, కొందరికి కలల్లో వస్తుంది. కొందరికి అక్షరాలు కనబడతాయి. దానిని ఉపాసన చేయడమే వారికి చెప్పదగిన సలహా. అది ఉగ్ర మంత్రమా కాదా? నువ్వు చెయ్యొచ్చా, చెయ్యకూడదా?అన్న అనుమానం వచ్చినప్పుడు, ఒక గురువు వద్దకు వెళ్లి సంప్రదించ వచ్చును. కానీ, మంత్ర ఉపాసన చేస్తేనే దేవత తరింపజేస్తుంది అని అనుకోకూడదు.

ఏరకంగా అయినా, అమ్మ అని పిలిస్తే చాలు. మాములుగా పొలాల్లో పని చేసుకునే వాళ్ళు ఉంటారు, పాలేరులు ఉంటారు, రిక్షావాళ్ళు ఉంటారు. వీరెవరూ ఉపాసన చేయరు కదా! వాళ్ళకి ఎవరికీ మోక్షం రాదా? చోఖామేలా అని చెప్పులు కుట్టుకునే వ్యక్తి ఉండేవాడు.అతడు ఎల్లప్పుడూ విఠల...విఠల....అని అనుకుంటూ తన పనులు చేసుకునేవాడు.కేవలం ఆ మూడక్షరాల మంత్రం తోటే అతడు మోక్షం పొందాడు. ఎవరిని తీసుకున్నకూడా, జోళ్ళు కుట్టిన వాడు, కుండలుచేసుకునేవాడు, బట్టలు నేసె వారు, వీరందరూ పెద్ద మంత్రాలతో ఉపాసన చేసిన వారు కారు. వాళ్లకు నోటికి వచ్చింది అని చెప్పుకునే వారు. కానీ, ఆ చెప్పుకునే పద్ధతి, దాని వెనుక, ఏ కోరికా లేకుండా, తన్మయత్వంతో చెప్పుకునేవారు కాబట్టి వాళ్ళకి తెలిసింది.

కనుక, ఏ మంత్రం చేస్తే దేవత తృప్తి చెందుతుంది అంటే ఖచ్చితంగా చెప్పలేము. ఒకటి మాత్రం నిజం, మనం సరియైనటువంటి ధర్మమార్గంలో నడుస్తున్నప్పుడు, ఆ దేవతయే తన మంత్రం నీ నోటి నాలిక పైన వినపడాలి అన్న తపనతో నీ దగ్గరికి వస్తుంది. "నాయనా, నా మంత్రం కొంచెం చెప్పు" అన్న ఆలోచన ఇచ్చి, ఓ మంత్రాన్ని అతనికి ఇస్తుంది. ఆ మంత్రం పుస్తకాల్లో ఉండకపోవచ్చు. ఆ మంత్రం జపిస్తే ఏమి వస్తుంది అన్న ఆలోచన కూడా తట్టకపోవచ్చు. నిష్కల్మషమైనటు వంటి మనసుతో ఏశబ్దం పలికినా అది మంత్రమే అయిపోతుంది. ఏది పలికితే నిన్ను రక్షిస్తుందో అదే మంత్రం, పదే పదే ఉచ్చరించుకుంటూ ఉండాలి. అందుచేత గొప్ప ఉపాసన చేయాలి, మహా షోడశి చెప్పాలి, పంచదశి చెప్పాలి..... ఇలా ఆలోచించవలసిన పనిలేదు. దాని కోసం పుట్టిన వారు, అమ్మ చేత నిర్ణయింపబడేవారు కొంతమంది ఉంటారు. మనకి ఏది అవకాశం వచ్చిందో, దాన్ని మనం సద్వినియోగపరుచుకుంటే.... అమ్మవారే వచ్చి మంత్రాలు ఇస్తుంది, దాంట్లో సందేహంలేదు.

సూక్తి

వివిధ రూపాలు, భాషలు, లింగ భేదములు, ఆలోచనలు, కర్మలు... వీటన్నింటిలో తనను తాను చూస్తూ ఆనందించడానికి జగన్మాతయే వీటిని సృష్టించింది.

~ శ్రీ గురు కరుణామయ

guruvaani

Srividya Learning Centre
#69, 6th Cross Street,
Girinagar Phase I, Bengaluru,
KA 560085, India.

srimeru999@gmail.com
+91 8088256632
www.srimeru.org